నేర వ్యవస్థ మూలాల్లోకి వెళ్లండి

- మంత్రి జూపల్లి కృష్ణారావు

హైదరాబాద్, జనవరి 31 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో పెట్రేగిపోతున్న డ్రగ్స్, అక్రమ మద్యం, సారా అమ్మకాల వంటి నేరవ్యవస్థ మూలాల్లోకి వెళ్లి నియంత్రణకు కృషిచేయాలని సిబ్బందికి ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. బండ్లగూడలోని ఎక్సైజ్ అకాడమీని మంత్రి జూపల్లి కృష్ణారావు తనిఖీ చేశారు. అకాడమీలో ఆయా విభాగాల పనితీరును తెలుసుకున్నారు. 129 మంది మహిళా ట్రైనీ కానిస్టేబుళ్లతో సంభాషించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సయ్యద్ అలీ ముర్తజా రిజ్వీ, అబ్కారీ శాఖ డైరెక్టర్ చెవ్వూరు హరికిరణ్, అకాడమీ డైరెక్టర్ అజయ్‌రావు పాల్గొన్నారు.

నయా 'ఉస్మానియా'కు సీఎం శంకుస్థాపన

- 2,700 కోట్లతో రెండేండ్లలో నిర్మిస్తాం: మంత్రి దామోదర

హైదరాబాద్, జనవరి 31 (నమస్తేతెలంగాణ): హైదరాబాద్‌లో ఉస్మానియా దవాఖాన నూతన భవన నిర్మాణానికి సీఎం రేవంత్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. గోషామహాల్ పోలీస్ గ్రౌండ్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్‌తో కలిసి సీఎం భూమి పూజ చేశారు. అనంతరం మంత్రి దామోదర రాజనర్సింహ మీడియాతో మాట్లాడుతూ.. రూ.2,700 కోట్లతో ఉస్మానియా దవాఖానను నిర్మించనున్నామని, రెండేండ్లలో అందుబాటులోకి తీసుకొస్తామని స్పష్టం చేశారు. కొత్త దవాఖానలో అన్ని రకాల వసతులు కల్పించనున్నట్టు చెప్పారు.

సీఎంతో దేశ్‌పాండే ఫౌండేషన్ సభ్యుల భేటీ

- విద్యా కార్యక్రమాల విస్తరణకు సహకరించాలని విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 31 (నమస్తేతెలంగాణ): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో దేశ్‌పాండే ఫౌండేషన్ సభ్యులు శుక్రవారం జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో భేటీ అయ్యారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఆంగ్ల నైపుణ్యాల పెంపునకు కృషి చేస్తున్న తమ సంస్థ కార్యక్రమాల విస్తరణకు సహకరించాలని విజ్ఞప్తిచేశారు. ఈ సందర్భంగా సీఎం రాష్ట్రంలోని కస్తూర్బా పాఠశాలల్లో పనిచేయాలని, మహబూబ్‌నగర్‌లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీని దత్తత తీసుకోవాలని ఫౌండేషన్ బాధ్యులను కోరారు. ఇందుకు వారు సానుకూలంగా స్పందించారు.

రాజ్యాంగంపై అసెంబ్లీలో ప్రత్యేక చర్చ పెట్టాలి: కూనంనేని

హైదరాబాద్, జనవరి 31 (నమస్తేతెలంగాణ): భారత రాజ్యాంగం 75 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శాసనసభలో ప్రత్యేక చర్చ నిర్వహించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన సీఎం రేవంత్‌కు లేఖ రాశారు. పంచాయతీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు పెంచేందుకు ఈనెల 7న శాసనసభ ప్రత్యేక సమావేశం నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు పత్రికల్లో వార్తలు వచ్చిన నేపథ్యంలో రాజ్యాంగంపై కూడా చర్చ జరపాలని కోరారు. శాసనసభా నాయకుడిగా సీఎం రేవంత్ చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. లేఖ ప్రతులను శాసనసభాపతి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రికి పంపినట్టు కూనంనేని వెల్లడించారు.

బీజేపీ పాలనలో దళిత సంక్షేమానికి నిధుల కోత

- సీపీఐ రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యుడు ఎం బాలనరసింహ

హైదరాబాద్, జనవరి 31 (నమస్తేతెలంగాణ): దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళిత సంక్షేమానికి నిధుల కోత పెరిగిందని రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎం బాలనరసింహ అన్నారు. శుక్రవారం దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సమావేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బాలనరసింహ మాట్లాడుతూ.. దేశంలో దళితులపై దాడులు పెరిగాయని ఆరోపించారు. కుల దురహంకార హత్యకు పాల్పడిన వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో యేసురత్నం, అనిల్‌కుమార్, సహదేవ్, రాజ్‌కుమార్, కుమార్‌స్వామి, టీ రామకృష్ణ, కే వెంకటస్వామి, వై ఉషశ్రీ, బీ లక్ష్మీపతి, కే రాజరత్నం పాల్గొన్నారు.

తెలంగాణలో మొదటి గిలియన్‌బరే కేసు!

- కిమ్స్‌లో చికిత్స పొందుతున్న మహిళ

సిద్దిపేట, జనవరి 31: తెలంగాణలో మొదటి గిలియన్ బరే సిండ్రోమ్ కేసు నమోదైంది. సిద్దిపేట రూరల్ మండలం సీతారాంపల్లికి చెందిన గుర్రం గ్రీష్మకు జనవరి 17న ఎడమచేతికి నొప్పిరావడంతో సిద్దిపేట న్యూరో దవాఖానకు తరలించారు. ఎమ్మార్వై స్కాన్ చేయడంతో అన్నీ నార్మల్‌గా వచ్చాయి. గిలియన్ బరే సిండ్రోమ్ వ్యాధి లక్షణాలు ఉన్నాయనే అనుమానంతో వైద్యులు గ్రీష్మను హైదరాబాద్‌లోని మల్లారెడ్డి దవాఖానకు తరలించారు. జనవరి 20న రెండు కాళ్లకు, 24న లంగ్స్‌కు వ్యాధి సోకడంతో అక్కడినుంచి కిమ్స్ దవాఖానకు తరలించారు. పరీక్షించిన కిమ్స్ వైద్యులు జీబీఎస్ వ్యాధి సోకినట్టు నిర్ధారించారు. గ్రీష్మకు ఇద్దరు అబ్బాయిలు, రెండు నెలల కూతురు ఉన్నారు.

మేల్కొనని సిద్దిపేట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ

ఒకవైపు కుటుంబ సభ్యులు, స్థానికులు జీబీఎస్ వ్యాధితో గ్రీష్మ చికిత్స పొందుతున్నదని చెబుతుంటే, సిద్దిపేట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాత్రం వ్యాధి నిర్ధారణ కాలేదని, తమకు అలాంటి రోగ నిర్ధారణ శాంపిల్స్ రాలేదని చెబుతున్నారు. కిమ్స్ వైద్యులు దవాఖాన లెటర్ ప్యాడ్‌పై గ్రీష్మ జీబీఎస్ వ్యాధితో బాధపడుతున్నదని నిర్ధారిస్తే, సిద్దిపేట ప్రభుత్వ వైద్య అధికారులు మాత్రం ఇంకా నిర్ధారించలేదు. దీనిపై జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి పల్వన్‌కుమార్ వివరణ కోరగా.. ఈ వ్యాధి ఒకరి నుంచి ఒకరికి సంక్రమించదని, వందలో ఒకరిద్దరికి మాత్రమే జెనెటిక్ లోపంతో వస్తుందని చెప్పారు.

దక్షిణ మధ్య రైల్వే

Follow us on X@SCRailwayindia

దమ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును.

No. Y/C. 256/Comml. Pub/NFR/2024-25. తేదీ: 30/01/2025

PUB/0102

హైదరాబాద్ డివిజన్‌లో అవుట్ ఆఫ్ హోమ్, RDN మరియు సకలవిధ స్టాటిక్ సర్వీస్ కేటగిరి ద్వారా కమర్షియల్ పబ్లిసిటీ కాంట్రాక్ట్స్ ఇచ్చుట.
ఇ-వేలం షెడ్యూల్ దిగువ ఇవ్వబడినది:

క్ర. సం.	కేటగిరి	క్యాటలాగ్ నెం.	వివరాలు	వేలం తేది	వేలం ప్రారంభ సమయం	వేలం ముగింపు సమయం
1	ADVT-HYB-MJF-OSN-114-25-1 (స్టేషన్ ఆవరణలో ప్రకటనలు-నాన్ డిజిటల్)	HYB-ADVT-MJF	లాలాగూడ హాల్ట్, మల్కాజ్‌గిరి, సఫిల్‌గూడ, దయానంద్‌నగర్ మరియు రామకిష్టాపురం స్టేషన్ల వద్ద RDN కేటగిరి క్రింద ప్రకటన హక్కులు	12.02.2025	11.00	11.30
2	MSS-HYB-MJF-PSKsk-85-25-1 (సకలవిధ స్టాటిక్ సర్వీసులు-పూజా సామాగ్రి కియోస్క్)	HYB-MSS-26	మల్కాజ్‌గిరి రైల్వే స్టేషన్ వద్ద పూజా సామాగ్రి కియోస్క్ ఏర్పాటు మరియు ఆపరేట్	13.02.2025	11.00	11.30
3	MSS-HYB-BSX-PSKsk-85-25-1 (సకలవిధ స్టాటిక్ సర్వీసులు-పూజా సామాగ్రి కియోస్క్)	HYB-MSS-26	బాసర రైల్వే స్టేషన్ వద్ద పూజా సామాగ్రి కియోస్క్ ఏర్పాటు మరియు ఆపరేట్	13.02.2025	11.10	11.40
4	ADVT-HYB-MDAK-OH-119-25-1 (అవుట్ ఆఫ్ హోమ్ ప్రకటన)	HYB-ADVT-30	మెదక్, గజ్వేల్ మరియు సిద్దిపేట రైల్వే స్టేషన్ల వద్ద హోమ్ కేటగిరి క్రింద ప్రకటన హక్కులు	17.02.2025	11.00	11.30
5	ADVT-HYB-MDAK-OSN-118-25-1 (స్టేషన్ ఆవరణలో ప్రకటనలు)	HYB-ADVT-30	మెదక్, గజ్వేల్ మరియు సిద్దిపేట రైల్వే స్టేషన్ల వద్ద RDN కేటగిరి క్రింద ప్రకటన హక్కులు	17.02.2025	11.10	11.40
6	ADVT-HYB-GWD-OSN-113-25-1 (స్టేషన్ ఆవరణలో ప్రకటనలు-నాన్ డిజిటల్)	HYB-ADVT-30	గద్వాల, శ్రీరామ్ నగర్, కర్నూల్ సిటి మరియు వెల్దుర్తి రైల్వే స్టేషన్ల వద్ద RDN కేటగిరి క్రింద ప్రకటన హక్కులు	17.02.2025	11.20	11.50
7	ADVT-HYB-KCG-OSN-116-25-1 (స్టేషన్ ఆవరణలో ప్రకటనలు-నాన్ డిజిటల్)	HYB-ADVT-30	కాచిగూడ రైల్వే స్టేషన్ వద్ద RDN కేటగిరి క్రింద ప్రకటన హక్కులు	17.02.2025	11.30	12.00

A0131 సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్, హైదరాబాద్

గోషామహాల్ పోలీస్ స్టేడియం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న కార్పొరేటర్ లాల్‌సింగ్, గోషామహాల్ పరిరక్షణ సమితి అధ్యక్షుడు వినోద్ యాదవ్, టీడీపీ, బీఆర్ఎస్ నాయకులు తదితరులు

ఉస్మానియా దవాఖాన శంకుస్థాపన కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు యత్నించిన బీజేవైఎం నాయకుడు రామును అరెస్టు చేస్తున్న పోలీసులు

ఉస్మానియా దవాఖాన ఇక్కడొద్దు

- గోషామహాల్ ప్రాంత వాసుల ఆందోళన
- ఇప్పుడున్న చోటే నిర్మించాలని డిమాండ్

అబిడ్స్/సుల్తాన్‌బజార్, జనవరి 31: ఉస్మానియా దవాఖానను గోషామహాల్ పోలీస్ స్టేడియంలో నిర్మించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని ఆ ప్రాంత వాసులు వ్యతిరేకిస్తున్నారు. పాతబస్తీలో భౌగోళికంగా ఇరుకుగా ఉండే ప్రాంతంలో భారీ దవాఖాన నిర్మించడం వల్ల ప్రజాజీవనానికి తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని చెప్తున్నారు. ప్రస్తుతం ఉస్మానియా దవాఖాన ఆవరణలోనే విశాలమైన స్థలం ఉన్నదని, అక్కడే కొత్త భవనాలను నిర్మించాలని కోరుతున్నారు. ఇండ్ల మధ్యలో 2000 వేల పడకల దవాఖాన ఏర్పాటు చేస్తే వాహనాల రాకపోకలు, రద్దీ ఎక్కువవుతుందని వివరిస్తున్నారు.

గోషామహాల్ పోలీస్ స్టేడియంలో ఉస్మానియా నూతన భవనాన్ని వ్యతిరేకిస్తూ స్వచ్ఛందంగా బంద్ చేపట్టిన వ్యాపార సముదాయాలు

ఆందోళనలు.. అరెస్టులు

ఉస్మానియా దవాఖాన శంకుస్థాపన సందర్భంగా గోషామహాల్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో స్థానికులు ఆందోళనకు దిగారు. బీఆర్ఎస్, బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. స్టేడియం ఎదుట బీఆర్ఎస్ నియోజకవర్గ నేతలు ఆనంద్‌కుమార్‌గౌడ్, ఆశిష్‌కుమార్‌యాదవ్, సురేశ్‌ముదిరాజ్, కార్పొరేటర్ లాల్‌సింగ్ నిరసన తెలిపారు. దవాఖాన ఏర్పాటుకు మద్దతు తెలిపేందుకు వచ్చిన సీపీఎం నేతలను కూడా పోలీసులు అడ్డుకుని స్టేషన్‌కు తరలించారు. మద్దతు తెలిపేందుకు వచ్చామని చెప్పినా వినిపించుకోలేదు. కాంగ్రెస్ నేతలు లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు కట్టడి చేశారు. రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్‌యాదవ్ పోలీసులకు నచ్చజెప్పి వారిని లోపలికి తీసుకెళ్లారు. ఆఖరికి శంకుస్థాపనలో పాల్గొనేందుకు వచ్చిన దవాఖాన సిబ్బందిని కూడా పోలీసులు అడ్డుకున్నారు. ఎంట్రీ పాస్‌లు చూపించినా పట్టించుకోలేదు. ఇలా అడుగడుగునా పోలీసులు స్టేడియంను దిగ్బంధించగా సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేసి వెళ్లారు.



రవీంద్రభారతిలో గద్దర్ జయంతి సందర్భంగా నివాళులర్పిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి తదితరులు

తెలంగాణ గర్వించే బిడ్డ గద్దర్: సీఎం

రవీంద్రభారతి, జనవరి 31: ప్రజావాగ్గేయకారుడు, తెలంగాణ గర్వించే బిడ్డ గద్దర్ అని, 50 ఏండ్లపాటు తన ఆట, పాట, మాటలతో ప్రజల్లో చైతన్యం నింపిన పోరాటయోధుడు అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొనియాడారు. ప్రభుత్వం శుక్రవారం రవీంద్రభారతిలో గద్దర్ జయంతిని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ మాట్లాడుతూ.. త్యాగానికి పోరాటానికి నిలువెత్తు ప్రతిరూపం గద్దర్ అని, తెలంగాణ సాంస్కృతిక సమాజానికి ఆయన విశేషమైన సేవలందించారని శ్లాఘించారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తెలంగాణ ప్రజలలో తన ఆట, పాటలతో చైతన్యాన్ని రగిలించారని చెప్పారు. తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాలకు ఊపిరిఅయ్యారని కొనియాడారు. ఆయన జీవితాంతం పీడితవర్గాల పక్షపాతిగానే ఉన్నారని అన్నారు. సినీ రంగంలో గద్దర్ పేరిట ప్రత్యేక అవార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీలు గోరటి వెంకన్న, మహేందర్‌రెడ్డి, సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్ వెన్నెల, ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ, గద్దర్ భార్య విమల, కుమారుడు సూర్యం తదితరులు పాల్గొన్నారు.

ఉస్మానియాకు 2700 కోట్లు ఎందుకు?

- 2000 పడకలతో నిర్మిస్తామని ప్రకటించిన ప్రభుత్వం
- వరంగల్, టిమ్స్, నిమ్స్ విస్తరణ కంటే భారీగా బడ్జెట్
- ఉస్మానియా అంచనాలపై నిపుణుల్లో అనుమానాలు

హైదరాబాద్, జనవరి 31 (నమస్తే తెలంగాణ): ఉస్మానియా దవాఖానకు నూతన భవనాలను నిర్మించేందుకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వం అంచనా వ్యయం కూడా ప్రకటించింది. 32 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంతో భవనాలు నిర్మిస్తామని, 2000 పడకలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నది. భవనాల నిర్మాణాలకు రూ.2,700 కోట్ల బడ్జెట్ అవసరమని ప్రభుత్వ పెద్దలు వెల్లడించారు. కానీ ఈ లెక్కలపై నిపుణులు విస్మయం వ్యక్తంచేస్తున్నారు. అంత ఖర్చు ఎందుకవుతుందని ప్రశ్నిస్తున్నారు. బీఆర్ఎస్ హయాంలో సకల సౌకర్యాలతో చేపట్టిన వరంగల్ సూపర్ స్పెషాలిటీ దవాఖాన, హైదరాబాద్ నలువైపులా నిర్మిస్తున్న తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(టిమ్స్) లతో పోల్చితే ఉస్మానియా ఖర్చు భారీగా ఉండడంలో ఆంతర్యమేంటని అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు. సుమారు 700 కోట్లు తేడా కనిపిస్తున్నట్టు నిపుణులు చెప్తున్నారు.

బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన దవాఖానాల నిర్మాణాలు

దవాఖాన	పడకలు	విస్తీర్ణం	బడ్జెట్
వరంగల్ హెల్త్ సిటీ	1750	16.50 ల.చ.అ	రూ.1100 కోట్లు
టిమ్స్(4)	1000	16 ల.చ.అ(సగటు)	రూ.900 కోట్లు (సగటు)
నిమ్స్ విస్తరణ	2000	25 ల.చ.అ	రూ.1700 కోట్లు

బీజేపీది దిగజారుడు రాజకీయం

మంత్రి సీతక్క మండిపాటు

హైదరాబాద్, జనవరి 31 (నమస్తే తెలంగాణ): ప్రజాసమస్యలను పక్కదారి పట్టించేందుకే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కృత్రిమ వివాదాలు సృష్టిస్తున్నదని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క మండిపడ్డారు. దేశంలోని నిరుద్యోగ, ఆర్థిక సమస్యలను కప్పిపుచ్చేందుకు సోనియా గాంధీ వ్యాఖ్యలను వక్రీకరిస్తూ దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నదని శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. పార్లమెంట్‌లో రాష్ట్రపతితో అవాస్తవాలు చెప్పించిందని ఆక్షేపించారు. గతంలో నూతన పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవానికి రాష్ట్రపతి ద్రౌపదిముర్మును ఆహ్వానించకుండా అవమానించిందని గుర్తుచేశారు.

రథసప్తమికి సిఫారసు.. టోకెన్లు రద్దు: టీటీడీ

హైదరాబాద్, జనవరి 31 (నమస్తే తెలంగాణ): తిరుమలలో రథసప్తమి వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. ఫిబ్రవరి 4న సిఫారసు లేఖల దర్శనాలు, సర్వదర్శనం టోకెన్లు పూర్తిగా రద్దు చేశామని తెలిపారు. శుక్రవారం టీటీడీ పాలకమండలి సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. శ్రీవారి దర్శనానికి నేరుగా వచ్చే భక్తులకు వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారా అనుమతిస్తామని తెలిపారు. అనంతరం తిరుపతి తొక్కిసలాట ఘటనలో గాయపడిన భక్తురాలు శైలజకు రూ.2లక్షల డీడీని బోర్డు సభ్యులతో కలిసి అందజేశారు. కాగా, తిరుమల వేంకటేశ్వరస్వామికి చెన్నైకి సెన్సార్ క్యాపిటల్ కంపెనీ ఎండీ, సీఈవో వెంకటేశ్ కన్నపన్ రూ. కోటి డీడీని విరాళంగా అందజేశారు.

నకిలీ టికెట్ల కలకలం..

శ్రీవారి దర్శనానికి నకిలీ టికెట్లతో వచ్చిన భక్తులను విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. హైదరాబాద్‌కు చెందిన నళినికాంత్ సహా మరో ఇద్దరు భక్తులు వైకుంఠం క్యూలైన్‌లో దర్శనానికి రాగా వారి టికెట్ స్కాన్ కాకపోవడంతో వెనక్కి పంపారు. సతీశ్ అనే దళారీ రూ.10లక్షల దాతల నకిలీ టికెట్లను ముగ్గురు భక్తులకు ఇచ్చి వారి వద్ద రూ. 2,100 వసూలు చేసినట్టు గుర్తించారు. భక్తుల ఫిర్యాదు మేరకు విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టారు.

విద్యారంగాన్ని మరింత బలోపేతం చేస్తాం

- మొగిలిగిద్ద హైస్కూల్ 150వ వార్షికోత్సవంలో సీఎం రేవంత్

షాద్‌నగర్, జనవరి 31: రాష్ట్రంలో విద్యారంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు బడ్జెట్‌లో ఏడు శాతం నిధులను కేటాయించామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. ఫరూఖ్‌నగర్ మండలంలోని మొగిలిగిద్ద గ్రామ ప్ర భుత్వ ఉన్నత పాఠశాల 150వ వార్షికోత్సవం లో శుక్రవారం ఆయన పాల్గొన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో గ్రామీణ ప్రాంత విద్యార్థులు విద్యతోపాటు సాంకేతిక నైపుణ్యంలో నూ ముందుండాలని అన్నారు. విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక టెక్నికల్ ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్టు వివరించారు. మొగిలిగిద్ద ప్రభుత్వ పాఠశాలకు చరిత్రలో ప్రత్యేక స్థానం ఉన్నదని.. మాజీ ముఖ్యమంత్రులు బూర్గుల రామకృష్ణరావు, మర్రి చెన్నారెడ్డి, ఉత్తరప్రదేశ్ మాజీ గవర్నర్ సత్యనారాయణరెడ్డి, మాజీ విద్యాశాఖ మంత్రి శ్రీనివాస్ రావు, విద్యావేత్త ప్రొఫెసర్ హరగోపాల్ వంటి మహానుభావులను అందించిన ఘనత ఈ పాఠశాలదని అన్నారు. చరిత్ర కలిగిన మొగిలిగిద్ద గ్రామ అభివృద్ధికి రూ.16 కోట్ల నిధులను మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్సీలు దామోదర్ రెడ్డి, కొదండరాంరెడ్డి, పట్నం మహేందర్‌రెడ్డి, ప్రొఫెసర్ హరగోపాల్‌లు పాల్గొన్నారు.

సెల్ఫ్‌గోల్ పోలింగ్‌పై సీఎం సీరియస్

- 420 రోజుల పాలనపై రెఫరెండం ఏమిటని మండిపాటు
- జాతీయ స్థాయిలో రాష్ట్రం పరువు పోయిందని ఆవేదన

హైదరాబాద్, జనవరి 31 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ నిర్వహించిన ఆన్‌లైన్ పోలింగ్‌పై సీఎం రేవంత్ సీరియస్ అయినట్టు తెలిసింది. సోషల్ మీడియాలో బలహీనంగా ఉన్నామని తెలిసినా కూడా ఏ ధైర్యంతో ఆన్‌లైన్ పోలింగ్ నిర్వహించారని ఆయన టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, కాంగ్రెస్ సోషల్ మీడియా చైర్మన్ మన్నె సతీశ్‌పై ఆగ్రహం వ్యక్తం చేసినట్టు సమాచారం. తాను ఏడాది కాలంగా పడిన కష్టాన్ని ఒక్క రోజులో గంగపాలు చేశారని, అసలు ఈ పోల్ ఇప్పుడు అవసరమా? అంటూ ఆగ్రహం వ్యక్తంచేసినట్టు తెలిసింది. కనీస ఆలోచన లేకుండా చేసిన పనికి దేశవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం పరువు పోయిందని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేసినట్టు గాంధీభవన్ వర్గాలు పేర్కొన్నాయి. ప్రజల వద్దకు పాలన కావాలా..? ఫాంహౌజ్ పాలన కావాలా..? అంటూ కాంగ్రెస్ అధికారిక హ్యాండిల్ ఐఎన్‌సీ తెలంగాణలో నిర్వహించిన 24 గంటల ఆన్‌లైన్ పోల్ సెల్ఫ్‌గోల్ అయిన విషయం తెలిసిందే. ఈ పోలింగ్‌లో పాల్గొన్న 67 శాతం మంది తమకు కేసీఆర్ పాలనే మళ్లీ కావాలని తెలిపారు.

పార్టీ నడిపే తీరు ఇదేనా: రేవంత్ ఫైర్

సీఎం రేవంత్‌రెడ్డి మన్నె సతీశ్‌కు ఫోన్ చేసి.. తమది 420 పాలన అని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయని, అటువంటి ఆరోపణల ట్రాప్‌లో మీరు (సోషల్ మీడియా విభాగం) పడిపోయి ఏకంగా పోలింగ్ నిర్వహించటం ఏమిటని మండిపడ్డట్టు తెలిసింది. టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్‌కు కూడా ఫోన్ చేసి ఇదేనా మీరు పార్టీని నడిపే తీరు అని, పార్టీ అనుబంధ విభాగాల్లో ఏం జరుగుతున్నదో చూసుకోరా? అని నిలదీసినట్టు తెలిసింది .ఈ నేపథ్యంలోనే మీడియా ముందుకు వచ్చిన మన్నె సతీశ్ ఆన్‌లైన్ పోలింగ్ మీద వివరణ ఇచ్చారు. ప్రజల వద్దకు పాలన కావాలా..? ఫాంహౌజ్ పాలన కావాలా..? అని చాలా క్లుప్తంగా పోల్ పెట్టామని, ఇది పార్టీ గురించో.. ఏ నాయకుడి గురించో పెట్టలేదని.. వివరణ ఇచ్చారు.

కిషన్‌రెడ్డిపై కేసు పెట్టాల్సిందే!: పొన్నం

బీసీ కమిషన్‌తో భేటీ

హైదరాబాద్, జనవరి 31 (నమస్తే తెలంగాణ): కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిపై బరాబర్ పోలీసు కేసు పెట్టాల్సిందేనని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టంచేశారు. ఓ యూట్యూబ్ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తేల్చిచెప్పారు. అల్లు అర్జున్‌పై కేసు పెట్టిన ప్రభుత్వం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిపై ఎందుకు పెట్టడం లేదని జనం ప్రశ్నిస్తున్నారని రిపోర్టర్ పొన్నం దృష్టికి తీసుకెళ్లారు.

రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, సభ్యులతో మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం ప్రత్యేకంగా భేటీ అయ్యారు. సెంట్రల్ ఓబీసీ లిస్టులో లేని 40కులాలను ఆ జాబితాలో చేర్చేలా కేంద్రానికి ప్రతిపాదన పంపాలని నిర్ణయించారు.

కాంగ్రెస్‌లో కుంపటి

మొదటిపేజీ తరువాయి...

తెలియజేయడానికి తన వద్దకు వచ్చిన ఎమ్మెల్యేలను ఉద్దేశించి 25 మంది ఎమ్మెల్యేల పనితీరు బాగాలేదని, రిపోర్టులు తమ వద్ద ఉన్నాయని సీఎం రేవంత్ వ్యాఖ్యానించిన నేపథ్యంలో ఒక వర్గం ఎమ్మెల్యేలు అసంతృప్తితో ఉన్నారని సమాచారం. వారితో సాన్నిహిత్యం ఉన్న ఎమ్మెల్యేలు వీలును బట్టి వారిని కలుస్తూ అభిప్రాయాలు తీసుకోవాలని, కలిసి వచ్చే వారిని కలుపుకొని పోవాలని ఈ సమావేశంలో నిర్ణయించినట్టు తెలిసింది.

40% వాటాలు,14% కమీషన్లు

ఇటీవల ప్రైమ్ ప్రాంతంలో ఉన్న భూ వివాదం కేసు విషయంలో రికార్డుల పరమైన పరిష్కారాల కోసం నంబర్-2గా చెప్పుకుంటున్న దక్షిణ తెలంగాణ ప్రాంతానికి చెందిన మంత్రిని కలవగా, సదరు మంత్రి 40% వాటా అడిగారని ఒక ఎమ్మెల్యే వాపోయినట్టు తెలిసింది. తాను ఇవ్వడానికి నిరాకరించడంతో ఇంత భూమిని నువ్వొక్కనివే ఏం చేసుకుంటావంటూ ఎదురు ప్రశ్నించారని, ఆ మంత్రి తమ వ్యాపార లావాదేవీల్లో కూడా 40% వాటా అడుగుతున్నారనే విషయాన్ని ముఖ్యనేత దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన కూడా ఎంతోకొంత చూసి ఇవ్వుపోరాదా? అని చెప్పారంటూ ఆ ఎమ్మెల్యే తన అనుభవాన్ని సహచరులకు వివరించినట్టు తెలిసింది. మరో మంత్రి అయితే ఎమ్మెల్యే అని కూడా చూడకుండా కమీషన్లు వసూలు చేస్తున్నారని, తాము సిఫారసు చేసిన కాంట్రాక్టు బిల్లులకు కూడా 14% కమీషన్ తీసుకుంటున్నారని చర్చించినట్టు సమాచారం. కాంగ్రెస్ పార్టీ అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్‌లో నిర్వహించిన ఆన్‌లైన్ పోలింగ్‌లో తెలంగాణ ప్రజలు కేసీఆర్ పాలననే తిరిగి కోరుకోవడం, ఆ మరుసటి దినమే పది మంది అసంతృప్త కాంగ్రెస్ ఎమ్మెల్యేలు భేటీ కావడం వంటి పరిణామాలు ఎటువైపు దారితీస్తాయోనన్న ఆసక్తి సర్వత్రా నెలకొన్నది.

వెంటాడిన నిఘా వర్గాలు

దక్షిణ తెలంగాణకు చెందిన 14 మంది ఎమ్మెల్యేలు భేటీ కావాలని మూడు రోజుల కిందటే నిర్ణయించుకున్నారని, హైదరాబాద్‌లోని ఓ